క్లుప్తంగా

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



విద్యాసామగ్రి అందజేస్తున్న దాతలు

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడు ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు శనివారం దాతలు విద్యా సామగ్రిని అందజేశారు. మాదాసు రమేష్‌బాబు సహకారంతో ఎంఈఓ రాచగుండ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మాదాసు చినబ్రహ్మయ్య, మూలె మహేంద్ర, చింతగుంపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

డయేరియా ప్రమాదకరం



తల్లులకు సూచనలిస్తున్న ఆరోగ్య పర్యవేక్షకుడు మసూద్ అలీ

సింగరాయకొండ: డయేరియా వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని చిన్నారుల తల్లులకు ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ సూచించారు. స్థానిక అంబేడ్కర్ నగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం స్టాప్ డయేరియాపై తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు నీళ్ల విరేచనాలు రోజుల తరబడి కాకూడదని వారికి జింక్ మాత్రలు, ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలని తెలిపారు.

ఆధునికీకరణ పనులు వేగవంతం చేయాలి



మోపాడు రిజర్వాయర్ కట్ట బలోపేతంపై ఎస్ఈతో చర్చిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

పామూరు: మోపాడు రిజర్వాయర్ ఆధునికీకరణ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఇరిగేషన్ అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మోపాడు రిజర్వాయర్‌ను శనివారం ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా 2021లో సీటి లీకేజి ప్రాంతాన్ని, అలుగు ప్రాంతాన్ని పరిశీలించారు. జైకా నిధులతో చేపట్టిన పనులు, పెండింగ్ పనులపై ఇరిగేషన్ ఎస్ఈ నాగమురళీమోహన్‌రావు, డీఈ బి.రవిలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్‌లో జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలన్నారు. రిజర్వాయర్ కట్ట వెడల్పు, పూడిక తీత పనులను ప్రతిపాదనలు పంపి ఆ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రధాన తూము లాక్ మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేయించాలని, రిజర్వాయర్‌కు నీరు వచ్చేలోగా పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా బొట్లగూడూరుకు చెందిన రైతులు తాము మినుము సాగుచేశామని ఒక్క తడి నీళ్లు ఇప్పించాలని రైతులు ఎమ్మెల్యే, అధికారులను కోరారు. అదేవిధంగా తూర్పు కట్టకిందపల్లె, పుట్టంనాయునిపల్లెకు చెందిన రైతులు రిజర్వాయర్ ప్రధాన కాల్వపై పొలాల్లోంచి రాకపోకలకు వీలుగా బ్రిడ్జి నిర్మాణం చేయించాలని కోరారు. ఏఈ శ్రీనివాసులు, మద్దిశెట్టి శ్రీధర్, గంజి గుంట్ల సుబ్బారెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, అడుసుమల్లి పభాకర్, ఇర్రి కోటిరెడ్డి, యం.హుస్సేన్‌రావుయాదవ్, గుంటుపల్లి శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి పాల్గొన్నారు.



అన్నెబోయినపల్లెలో మానవహారం చేస్తున్న వైద్యాధికారులు, విద్యార్థులు

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

లింగసముద్రం: డయేరియా, డెంగీ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. మండలంలోని అన్నెబోయినపల్లెలో డయేరియా, డెంగీ వాధులపై శనివారం ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుషిత నీరు ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా ప్రబలే అవకాశం ఉందన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా డయేరియాను అరికట్టవచ్చన్నారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పీ కె.మహిమ, ఏఎన్ఎం మెర్సీ, పంచాయతీ కార్యదర్శి ఎస్‌కే బీబీ జాన్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్‌కే నాయబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

వెలిగండ్ల: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఈ నెల 8న ఘనంగా నిర్వహించాలని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలన్నారు. వెలిగండ్లలో వైఎస్సార్ కార్యక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, వైఎస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉలవపాడు: మండల పరిధిలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జేసీఎస్ మండల కన్వీనర్ ధనకోటేశ్వరరావు, మండల కన్వీనర్ పోతురాజులు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు జయంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

కందుకూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు షేక్ రఫీ, గంగవరపు వెంకట్రావ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం 9 గంటలకు రెవెన్యూ కార్యాలయం వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తామని, అనంతరం కేక్ కట్ చేస్తామని తెలిపారు. తరువాత సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామని చెప్పారు. పట్టణ, మండల పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజశేఖర్‌రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పొగాకు అత్యధిక ధర రూ. 364



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శనివారం నిర్వహించిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 364 పలికింది. జమ్ములపాలెం, తుమాడు గ్రామాలకి చేందిన రైతులు 1087 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 1022 కొనుగోలు జరగగా, 65 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 364 పలకగా, కనిష్ఠ ధర రూ. 205 పలికింది. సరాసరి రూ. 308. 89 పలికింది. ఈ వేలంలో మొత్తం 41 మంది పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

కొండపి (సింగరాయకొండ): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో పొగాకు చూర, ముక్క గరిష్ఠ ధర 145 రూపాయలు పలికిందని వేలం నిర్వణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. 669 బేళ్ళు వేలానికి తీసుకొని రాగా అందులో 550 బేళ్ళు కొనుగోలయ్యాయి. కనిష్ఠ ధర రూ. 57, సరాసరి ధర రూ. 95.82 పలికాయి.

8 నుంచి నీటి సరఫరాకు అంతరాయం

కందుకూరు: కందుకూరు పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్స్ మరమ్మతుల కారణంగా ఈనెల 8వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మంచినీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ఫిల్టర్ బెడ్స్‌లో ఫిల్టర్ మీడియాను మార్చడంతో పాటు, మంచినీటి శుద్ధి ప్లాంట్ మరమ్మతుల కారణంగా నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ నెల 8వ తేదీ పాక్షికంగా కొంతమేర నీటి సరఫరా నిలిచిపోనుండగా, 9వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నీటి సరఫరాలో పూర్తి అంతరాయం ఉంటుందన్నారు. ప్రస్తుతం ప్రతి రోజు నీటి సరఫరా చేస్తున్నామని, మరమ్మతుల సమయంలో రోజు మార్చి రోజు నీటి సరఫరా ఉంటుందన్నారు.

మండల సర్వసభ్య సమావేశం రేపు

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ బెల్లం నిర్మల ఆధ్వర్యంలో జరగనున్నట్లు ఎంపీడీఓ జలజాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలి



సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

లింగసముద్రం: సచివాలయ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ సచివాలయాల్లో రికార్డులు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయంలో ఉండి సక్రమంగా విధులు నిర్వర్తించాలన్నారు. పనిమీద బయటకు వెళ్లాల్సి వస్తే రికార్డుల్లో ఎక్కడికి వెళుతున్నది రాసి వెళ్లాలన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అక్కడ పరిష్కరించలేనివి మాత్రమే పై అధికారులకు తెలియజేయాలన్నారు.

వసతిగది నిర్మాణానికి భూమిపూజ



రామాయపట్నం హైస్కూల్‌లో భూమిపూజ

ఉలవపాడు: దాతల సహకారంతో విద్యార్థుల మధ్యాహ్న భోజన వసతి గది నిర్మాణానికి శనివారం రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూమిపూజ చేశారు. పాఠశాలలో విద్యార్థులు భోజనం చేయడానికి పడుతున్న ఇబ్బందులు గమనించి గ్రామానికి చెందిన దాత అవనిగడ్డ నాగయ్య రూ.3 లక్షలతో మధ్యాహ్న భోజన వసతి గది షెడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చారు. పాఠశాల ఆవరణలో షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. దాత నాగయ్యతో పాటు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సుధాకరరావులు నిర్మాణ పనులు ప్రారంభించారు. మాజీ సర్పంచ్ కృష్ణ, పీడీ జీవన్ కుమార్, స్టాఫ్ సెక్రటరీ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి ముఖర్జీ కృషి ఎనలేనిది



శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పామూరు: బీజేపీ బలోపేతానికి దివంగత శ్యాంప్రసాద్ ముఖర్జీ కృషి ఎనలేనిదని బీజేపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండిశెట్టి వెంకట రమణయ్య పేర్కొన్నారు. స్థానిక పాట్టిశ్రీరాములు వీధిలోని బీజేపీ కార్యాలయం వద్ద శనివారం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖర్జీ ఆశయ సాధనకు బీజేపీని గ్రామీణస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యు.శ్రీను, పి.విజయ్‌కుమార్, చామల శ్రీనివాసులు, కోనేటి సతీష్, ఆకాష్, శ్రీరామ్‌రామారావు, జి.నాగబాబు, బి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి రూరల్: అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయిలో తిరిగి సమస్యలు తెలుసుకోవాలన్నారు. మండల సమావేశాలకు అధికారులు సమగ్ర సమాచారంతో రావాలన్నారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికే ప్రారంభంలో ఉన్న అభివృద్ధి పనులను కొనసాగింపుల్లో అడ్డంకులు లేకుండా చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాగులచెరువు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించి, చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ మహేష్ బాబు, ఈఓఆర్‌డీ అన్నమ్మ, ఏఈలు శ్రీకాంత్, తిరుపాలు, సీడీపీఓ సరోజని, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దాడి ఘటనలో రిమాండ్

పామూరు: వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ఇద్దరికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై యం.సైదుబాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు... పామూరులో బస్టాండ్ వద్ద ఉన్న కూల్‌డ్రింక్స్ దుకాణం నిర్వాహకుడు పుల్లయ్యతో కటకం రవి, జగన్నాథం గోపిలు గొడవ పడి దాడి చేశారు. ఘటనలో బాధితుడు పుల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం దాడికి పాల్పడ్డ కటకం రవి, జగన్నాథం గోపీలను అరెస్టు చేసి కనిగిరి కోర్టులో పరచగా జడ్జి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం ఆదివారం సాయంత్రం 4గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో జరుగుతుందని పార్టీ కార్యాలయ ప్రతినిధి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న బీటీఏ నాయకులు

కందుకూరు: నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కోరుమానిపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయున్ని అసభ్య పదజాలంతో దూషించిన రేషన్ డీలర్‌ను కఠినంగా శిక్షించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కల్లగుంట మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీటీఏ సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని పాలూరు ఎంపీయూపీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంఈఓ అనుమతి లేకుండా రేషన్ బియ్యాన్ని పాఠశాలలో గదుల్లో పెట్టొద్దు అన్న ఉపాధ్యాయుడిని రేషన్ డీలర్ నోటికొచ్చినట్లు తిట్టారని, దీంతో కన్నీరు పెట్టుకున్న ఉపాధ్యాయుడి వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుందన్నారు. ఒకవైపు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులను గౌరవించాలని చెప్తున్నా ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయుడి అనుమతి లేకుండా తరగతిలోకి ప్రవేశించి విధులకు ఆటంకం కలిగించడంతోపాటు, భయభ్రాంతులకు గురిచేసిన డీలర్‌పై కేసు నమోదు చేయాలన్నారు.

లక్ష్మీనృసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డీబీవీ స్వామి



మంత్రి స్వామికి వినతి పత్రం సమర్పిస్తున్న గ్రామస్తులు

మర్రిపూడి: పృధులగిరిపై వేంచేసిన శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతుకృషి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డీబీవీ స్వామి అన్నారు. శనివారం మంత్రి లక్ష్మీనృసింహ స్వామి దర్శించుకుని పూజలు ఆలయ ప్రధాన అర్చకులు నారాయణం మారుతీచార్యులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలకారు. ఆయన మాట్లాడుతూ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఘాట్‌రోడ్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించేందుకు ఎల్ఈడీ స్కీన్‌లు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. అనంతరం రెడ్ల సత్రం నుంచి మెట్లవరకు నాలుగు కల్వర్టులతో కూడిన సీసీ రోడ్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆలయంలో కనీస వసతులు ఏర్పాటు చేయాలంటూ మంత్రికి గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. వై. శ్రీనివాసులు, టి. నరసింహారావు, జి. హనుమా రెడ్డి, ఆర్. వీరనారాయణ, వై. వెంకటరెడ్డి, ఎస్. యోగిరెడ్డి, బీఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు.

జూనోసిస్ వ్యాధులతో జాగ్రత్త



సింగరాయకొండ: కుక్కలకు వ్యాక్సినేషన్ చేస్తున్న దృశ్యం

సింగరాయకొండ: పెంపుడు కుక్కలు, ఇతర జంతువుల కారణంగా మనుషులకు సోకే జూనోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి హజరత్ తెలిపారు. స్థానిక పశువైద్యశాలలో శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా కుక్కలకు యాంటీ ర్యాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. పెంపుడు కుక్కలకు వచ్చే వ్యాధులు, చికిత్స, ఆహార నియమాల గురించి పెంపకం దారులకు అవగాహన ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా 98 కుక్కలకు వ్యాక్సినేషన్ చేశారు. పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank)

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్వాధీనత ప్రకటన

(రూల్ 8(1)) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002) (స్థిరాస్తుల కొరకు)

[illegible] సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద [illegible]

[illegible] సెక్షన్ 13(4) క్రింద [illegible] తేది.02.07.2024 న స్వాధీనం చేసుకొన్నారని [illegible]

[illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు వారి చార్జికి లోబడి ఉంటాయి.

1) చీరాల బ్రాంచ్ — బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ యోహోషువ — ఫోన్ నెం.95021 97250

[illegible]
డిమాండ్ నోటీసు తేది : 21.12.2023 — స్వాధీనత తేది : 02.07.2024
బకాయి మొత్తం : రూ.10,04,275/- [illegible]
స్థిరాస్తుల వివరములు : ఆస్తి నెం.1 : [illegible] ఆస్తి నెం.2 : [illegible]

2) [illegible]
డిమాండ్ నోటీసు తేది : 15.02.2024 — స్వాధీనత తేది : 02.07.2024
బకాయి మొత్తం : రూ.7,45,693/- [illegible]
స్థిరాస్తి వివరములు : [illegible]

3) [illegible]
డిమాండ్ నోటీసు తేది : 15.02.2024 — స్వాధీనత తేది : 02.07.2024
బకాయి మొత్తం : రూ.4,16,162/- [illegible]
స్థిరాస్తి వివరములు : [illegible]

4) పెద అలవలపాడు బ్రాంచ్ — బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ అజిత్ కుమార్ — ఫోన్ నెం.90329 43883

[illegible]
డిమాండ్ నోటీసు తేది : 04.11.2023 — స్వాధీనత తేది : 02.07.2024
బకాయి మొత్తం : రూ.11,72,501.72 పై [illegible]
స్థిరాస్తి వివరములు : [illegible] (దస్తావేజు నెం.2001/2018) [illegible]

5) సంతరావూరు బ్రాంచ్ — బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ అశ్విని విమల్ — ఫోన్ నెం.94529 36121

[illegible]
డిమాండ్ నోటీసు తేది : 08.02.2024 — స్వాధీనత తేది : 02.07.2024
బకాయి మొత్తం : రూ.11,91,910/- [illegible]
స్థిరాస్తి వివరములు : [illegible]

తేది : 02.07.2024
ప్రదేశం : ఒంగోలు

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు